మంగళవారం, తెలంగాణ
18 నవంబర్ 2025

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## ఢిల్లీలో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన



**వికారాబాద్, నవంబర్ (నినాదం):** సీజేఐ గావాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా సోమవారం ఢిల్లో ఎమ్మా ర్పీ ఎస్ వ్యవస్థపాక అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరైయ్యారు. న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీ ఎస్ అధినేత మంద కృష్ణ నేతృత్వంలో పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ రావుమాదిగ, రవి మాదిగ, కిష్టయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో అయ్యప్పస్వామి 18వ మహా పడిపూజ మహోత్సవం



**కీసర, నవంబర్ 17, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి గురుస్వామి18వ అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యువజన విభాగం అనుబంధ సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బొంతు శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర, నవంబర్ 17, (నినాదం):** కీసర మండలం, బొంతు శ్రీదేవి కార్పొరేటర్ పుట్టినరోజు సందర్భంగా వారి ఇంట్లో బర్తడే కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, టీజేఎస్అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ కాలనీ ఆర్గనైజర్ సెక్రెటరీ భద్రు నాయక్, నాగారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్ సందర్బంగా రోగులకు పండ్లు పంపిణీ



**కొడంగల్, నవంబర్ 17(నినాదం):** స్వేరో నెట్వర్క్ వ్యవస్థాపకులు డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్బంగా కొడంగల్ స్వేరో నాయకులు కొడంగల్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా స్వేరో స్వేరో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ముకుంద స్వేరో, కొడంగల్ మండల అధ్యక్షుడు కుప్పగిరి సాయిలు స్వేరో మాట్లడుతూ, స్వేరో నెట్వర్క్ వ్యవస్థాపకులు డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రతి ఏటా నవంబర్ మాసంలో 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిజ్ఞ దివస్ వార్షికోత్సవాలు రాష్ట్రామాంతటా స్వేరో ఆధ్వర్యంలో జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డా, సాకేత్, స్వేరో నాయకులు శ్రీనివాస్, సునీల్, అశోక్, మైముద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



**సిద్ధిపేట (నంగునూర్) నినాదం :** నంగునూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల కోసం ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రింటర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధగా చదువుకోని తల్లిదండ్రులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాల కి మంచి పేరు తీసుకురావాలి చదువు విషయంలో పిల్లలు మెరుగ్గా చదవడం కొరకు అవసరమైనది తన వంతుగా సహాయం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాల అవసరాలను గుర్తించి సంఘ సేవా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందరం రవి, పాఠశాల ఉపాధ్యాయులు, అనిల్ యాదవ్, బాబు, బాలకిషన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ వ్యవసాయం సంస్కృతి సంప్రదాయాలకు నిలయం

**దాతలు సహకరిస్తే మరింత మందికి అన్నదానం అందిస్తాం**

**తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని**





**జవహర్‌నగర్, నవంబర్ 17 (నినాదం):** వ్యవసాయం అనేది భారతదేశంలో సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని ఆ సాంప్రదాయాలను పాటించడం గౌరవించడం మన విధి అని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రైతు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారు అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకొని హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారని రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే తమ ధ్యేయమన్నారు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోసం వందల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారని అన్నారు. అందులో కొంతమందికైనా తమ సంస్థ నుండి అన్నదానం అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం కూడా జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ప్రతి సోమవారం ఐదు రూపాయలకే భోజనం కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని పేర్కొన్నారు. త్వరలో ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ గత మూడు వారాల నుండి తమ శక్తి మేరకు సుమారు వందమంది వరకు అన్నదానం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం మాకు ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. ఈ మహా రైతు అన్నదాన కార్యక్రమానికి మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి తమకు సహకారం అందిస్తే ఎక్కువమందికి అన్నదానం అందించేందుకు అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దాతలు ఎవరైనా తమ సహకారాన్ని ఫోన్ పే, గూగుల్ పే ద్వారా అందించవచ్చు అన్నారు. మా నెంబర్ 90320 88236 కు దాతలు వీలైనంతవరకు సహాయ సహకారాలు అందించాలన్నారు. మూడో విడత అన్నదాన కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారుక్, సామాజిక కార్యకర్త రచన రెడ్డి సహకరించారని వారికి సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు. సంస్థ సభ్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సోమవారం రైతు అన్నదానం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, మా నుండి అన్నదానం స్వీకరించిన వారు హర్షం వ్యక్తం చేస్తూ ఉండడంతో తమకు ఎంతో ఆనందం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అంబాల మల్లేష్ ఎండి రహిమాన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**సిద్దిపేట (నినాదం):** డ్రై ఫ్రూట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. సోమవారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన డ్రై ఫ్రూట్ హౌస్ షాపును ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రస్తుతం తింటున్న ఆహార పదార్థాలు రసాయనిక ఎరువులతో మిళితమై ఉంటున్నాయని, తద్వారా శరీరానికి కావలసిన సరియైన పోషకాలు లభించడం లేదన్నారు. అందుకుగాను ప్రతి ఒక్కరూ డ్రై ఫ్రూట్స్ వినియోగించి ఆరోగ్య సమతుల్యతను కాపాడుకోవడం ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ డ్రై ఫ్రూట్ హౌస్ బ్రాంచీలు భారతదేశంలో 220 పైగా ఉన్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యంత నాణ్యమైన డ్రైఫ్రూట్లను అందిస్తున్న ఏకైక సంస్థగా తెలిపారు బెంగళూరు, పూణే ,హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ , కోయంబత్తూర్ , అహ్మదాబాద్ , మొహాలి, బళ్లారి, కర్నూల్ వంటి ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా 200 పైగా బ్రాంచీలు ఉన్నట్లు డ్రై ఫ్రూట్ హౌస్ నిర్వాహకులు తెలిపారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి

- డివిజన్ కార్యదర్శి పి.శివబాబు



**జవహర్‌నగర్, నవంబర్ 17 (నినాదం):** పేదల పక్షపాతి పేదల అభ్యున్నతి కొరకు నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డే అని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పి. శివ బాబు అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ,వర్ధంతిని పురస్కరించుకొని కార్పొరేషన్ పరిధిలోని మహనీయుల విగ్రహాల వద్ద 41వ వర్ధంతి సభ పుస్తకావిష్కరణ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ బాబు మాట్లాడుతూ, సమ సమాజ నిర్మాణ స్థాపనలో చంద్రపుల్లారెడ్డి ఎనలేని కృషి చేశారని, పేదల కొరకు నిరంతరం పోరాడిన మహనీయుడని, పెత్తందారీ వ్యవస్థను కూకటి వేళ్ళతో తొలగించినప్పుడే సమ సమాజ స్థాపన జరుగుతుందని తద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుందని తెలిపారు. పేదల అభ్యున్నతి కొరకు నిరంతరం కృషిచేసిన మహనీయుడు చంద్ర పుల్లారెడ్డి అని తెలిపారు. అతని వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కార్పొరేషన్ పరిధిలో జరగడం ఆనందదాయకమన్నారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జయసుధ, నాయకులు శ్యామ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాములు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సిపిఐ బస్సు జాతాను విజయవంతం చేద్దాం

- సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్



**కొడంగల్, నవంబర్, 17(నినాదం):** దేశ స్వతంత్ర్యం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలను, త్యాగాలను నేటి యువ తరానికి గుర్తు చేయడం కోసం గద్వాల జిల్లా కేంద్రం లో ప్రారంభమైన బస్సుజాత మంగళవారం ఉదయం 10 గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుకొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు గంటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మిక, విద్యార్థి, రైతు, మహిళ, వ్యవసాయ కార్మిక, యువజన తదితర అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఆయా వర్గాల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3 వేల గ్రామాల్లో భూస్వాముల, దొరల ఆగడాల నుండి ప్రజలకు విముక్తి కల్పించి భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహోత్తర చరిత్ర కలిగిన పార్టీ అని గుర్తు చేశారు. 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో కొడంగల్ మండల పార్టీ నాయకులు, కామమ్యూనిస్టు భావాలు గల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పీడీఎస్‌యూ 50 ఏళ్ల పయనం

- విద్యార్థులకు అండగా కొనసాగుతాం
- పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాజేష్



**చేవెళ్ల,నవంబర్ 18(నినాదం):** దేశవ్యాప్తంగా అర్థశతాబ్దం నుంచి విద్యార్థుల గొంతుకగా నిలిచిన పిడిఎస్‌యు విద్యార్థి సమస్యల పరిష్కారానికి అచంచలంగా పనిచేస్తోందని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ తెలిపారు. చేవెళ్ల అంబేద్కర్ భవన్‌లో సోమవారం జరిగిన పిడిఎస్‌యు డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పుట్టిన పిడిఎస్‌యు డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ప్రజా ఉద్యమాల నుంచి రాజకీయ నాయకుల వరకూ ఎన్నో నాయకులను తీర్చిదిద్దిన వేదికగా నిలిచిందని రాజేష్ పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మిక ఉద్యమాలకు కూడా సంఘం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంలో డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొజ్జి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మ్యాతరి అశోక్, ఉపాధ్యక్షుడిగా అజయ్, సహాయ కార్యదర్శిగా రఘుపతి, కోశాధికారిగా హరీశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో జైపాల్, రాజు, సాయిరాం, టింకు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కేటింగ్ టోర్నమెంట్‌లో ప్రతిభ



**అల్వాల్, నవంబర్ 17 (నినాదం):** ఇండియన్ బిగ్ వెస్ట్ సపోటార్స్ స్కేటింగ్ 2025 ఆల్ ఇండియా ఓపెన్ స్కేటింగ్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో యూత్ రోలర్ స్కేటింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ట్యాంక్ బండ్ పై నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో స్వీట్ స్కేటింగ్ అకాడమీ సైనిక్ పూరి విద్యార్థులు అధికంగా పథకాలు సాధించడం జరిగిందని కోచ్ కన్నా గౌడ్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో వివిధ రకాల స్కేటింగ్ ప్రో ఇన్ లైన్ క్యాడ్ స్కేటింగ్ రెగ్యులర్ ఇన్ లైన్స్ స్కేటింగ్ నిర్వహించడం జరిగింది ఈ టోర్నమెంట్లో అత్యధికంగా 800 పైగా విద్యార్థులు పాల్గొనడం జరిగింది. సెంట్ మేరీ బ్రిటానియా కాన్వెంట్ విద్యాలయ హై స్కూల్ విద్యార్థిని పోస్తూ బ్లేస్సి రెండో తరగతి విద్యార్థిని అండర్-8 మొదటి బహుమతి సాధించడం జరిగింది.

## జగద్గిరిగుట్ట ఆలయ భూములను కాపాడండి

**లెనిన్ నగర్‌లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించండి**

**ప్రజావాణిలో సీపీఐ నాయకుల వినతి**






**కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (నినాదం):** జగద్గిరిగుట్ట సర్వే నెంబర్ 348/1 లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయనికి చెందిన భూములు తమకు కేటాయించారంటూ అమాయక ప్రజలను మోసం చేసి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆలయ భూముల్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేసి ఆలయ భూములను కాపాడాలని, గదుల రామారావు డివిజన్ లెనిన్ నగర్ లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాలని కోరుతూ ప్రజావాణిలో సిపిఐ నేతలు వినతిపత్రం అందజేశారు. అందులో భాగంగా జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ భూములను కాపాడి ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని మండల రెవెన్యూ అధికారి అశోక్ కు వినతిపత్రం అందజేశారు. గతంలో హైడ్రా కూల్చిన పలు ప్రభుత్వ భూముల్లో తిరిగి నిర్మాణాలు మొదలైనాయని అట్టి వారి పై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ సి బ్లాక్ చౌరస్తాలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో పోకిరీలు గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించి గొడవలు అల్లర్లు సృష్టిస్తున్నారని మహిళలు, వృద్ధులు, పిల్లలు ఆ ప్రాంతం నుండి కాలినడకన వెళ్లడానికి జింకుతున్నారని, వెంటనే విధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏసురత్నం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ మండల నాయకులు సధనంద్, సాయిలు,కుమార్, రవి,మధు, ప్రవీణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 19న మణికొండ మున్సిపల్ నూతన భవన కార్యాలయం ప్రారంభోత్సవం



**రాజేంద్రనగర్ నవంబర్ 17( నినాదం):** మణికొండ మున్సిపల్ నూతన భవనాన్ని ఈనెల 19న ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నూతన మున్సిపల్ భవనం క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తెలిపారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీలో నిర్మించిన నూతన భవన కార్యాలయాన్ని సందర్శించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ప్రజల సౌకర్యార్థం అత్యంత నాణ్యతమైన అన్ని వసతులు కలిగిన కార్యాలయ భవనాన్ని 40 లక్షల వ్యయంతో నిర్మించుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మణికొండమాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , మాజీకౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి , నార్సింగి మార్కెట్ డైరెక్టర్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 18 నవంబర్ 2025


## ఆధునిక వైద్యంతో 'మూర్ఛ' నయం

### అమృత న్యూరో ఆస్పత్రి వైద్యుడు రాజేందర్

### వరల్డ్ ఎపిలెప్సి డే సందర్భంగా అవగాహన



**జమ్మికుంట నవంబర్ 17 (నినాదం):** వరల్డ్ ఎపిలెప్సి డే సందర్భంగా జమ్మికుంటఅమృత న్యూరో హాస్పిటల్ డాక్టర్ కందికొండ రాజేందర్ డీఎం న్యూరాలజిస్ట్ సోమవారం మూర్ఛ పై అవగాహన కల్పించారు. నేటి ఆధునిక వైద్యశాస్త్రంలో మూర్ఛ వ్యాధికి చాలా సమర్థవంతమైన మందులు లభ్యమవుతున్నాయని, వీటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా అతి తక్కువని వెల్లడించారు. మూర్ఛ వ్యాధి అన్ని వయసుల వారికీ రావొచ్చుని, ఈ వ్యాధికి పలు రకాల కారణాలు ఉండవచ్చని చెప్పారు. చిన్నపిల్లల్లో అధిక జ్వరం, మెదడులో నిర్మాణ సంబంధిత సమస్యలు లేదా జన్యుపరమైన కారణాలు వల్ల ఫిట్స్ రావచ్చుని, పెద్దవారిలో షుగర్ తక్కువ అవ్వడం, అధికంగా మద్యం సేవించడం, ప్రమాదాలలో మెదడు గాయాలు వంటి సమస్యలు సీజర్స్‌కు దారితీస్తాయని వివరించారు. మూర్ఛ వ్యాధి గురించి సమాజంలో ఇంకా చాలా అపోహలు ఉన్నాయని వెల్లడించారు. "ఒక్కసారి వస్తే తగ్గదు", "మందులు పనిచేయవు", "సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ" వంటి అభిప్రాయాలు నిజం కావని, ఇవన్నీ కేవలం అపోహలు మాత్రమేనని డాక్టర్ రాజేందర్ స్పష్టం చేశారు. డాక్టర్‌ను సంప్రదించి కారణాన్ని నిర్ధారించుకొని సరైన చికిత్సను ప్రారంభిస్తే, చాలా మంది రోగులు పూర్తిగా నియంత్రణలో సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. ప్రత్యేకంగా పెళ్లి వయసులో ఉన్న యువతులు ఈ వ్యాధి కారణంగా సమాజంలో అనవసర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, కానీ సరైన వైద్యచికిత్స తీసుకుంటే, వీరు కూడా అందరి లాగానే ఆరోగ్యంగా, సంతోషంగా జీవించవచ్చని చెప్పారు. పెళ్లి, గర్భధారణ, కుటుంబ జీవితంఅన్నీ డాక్టర్ సూచించిన చికిత్సతో సులభంగానే కొనసాగించవచ్చని వివరించారు. మూర్ఛ వ్యాధి పై ఉన్న అపోహలను వదిలేసి, న్యూరాలజిస్ట్‌ను సంప్రదించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. అన్ని వయసులవారు సరైన మందులు, నియమాలు పాటిస్తూ ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రణలోకి వస్తుందని పేర్కొన్నారు.

## జవహర్ నగర్‌లో అక్రమ నిర్మాణాలను సహించేది లేదు

### -కాప్రా ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్



**జవహర్ నగర్, నవంబర్ 17 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే సహించేది లేదని ఎంతటి వారనైనా ఉపేక్షించబోమని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని కాప్రా ఎమ్మార్వో బైరెడ్డి రాజశేఖర్ హెచ్చరించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అక్రమ నిర్మాణాలను సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తున్నామని భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను పేపర్ లేఔట్ ల ద్వారా విక్రయిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇకపై వారి ఆటలు సాగవు అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈర్ల శేఖర్ ను పరామర్శించిన కరిపే రాజు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం):** తెలంగాణ ఉద్యమ కారుడు ఈర్ల శేఖర్ ను తెలంగాణ ఉద్యమ కారు డు కరిపే రాజు వంజరి సోమవారరం నగరంలోని వీక్లీ మార్కెట్ లో గల ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. తెలంగాణ ఉద్యమకారుడు ఈర్ల శేఖర్ కు అండగా పార్టీలకు అతీతంగా అండగా అన్ని రాజకీయ పార్టీలు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈర్ల శేఖర్ తెలంగాణ ఉద్యమంలో వందల సార్లు అరెస్ట్ లు, కోర్టు కేసులు, బుల్లెట్ వాటర్ ఫైరింగ్ లాంటి దెబ్బలను తట్టుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమం చేసిన నాయకునికి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ఇసుమంతయిన న్యాయం జరగలేదని అన్నారు. ఈర్ల శేఖర్ లాంటి ఉద్యమకారుల త్యాగాల వల్లే తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోగలిగామని, ప్రతీ ఒక్కరూ మానవతా దృక్పథంతో అండగా నిలవాలని కోరారు. ఈర్ల శేఖర్ ఆరోగ్య పరిస్థితిని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకువెళ్లి ఈర్ల శేఖర్ కుటుంబాన్నీ ఆదుకునేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## రేపు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం):** మహిళా, శిశు, వికలాంగుల,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఈనెల19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్నినిర్వహించడం జరుగుతుందని మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లాఅధికారి కే.సుధారాణి తెలిపారు.మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖఆధ్వర్యంలో వయోవృద్ధుల వారోత్సవాలను బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్‌మీటింగ్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు. కావున ప్రతిఒక్కరు వయోవృద్ధుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు.కావున అందరూ ఈ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మల్లారంలో ఘనంగా షష్టిపూర్తి వేడుకలు

### - హాజరైన. బీజేపీ చల్ల నారాయణ రెడ్డి



**మల్హర్ నవంబర్ 17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో సోమవారం రామరావు సమ్మక్క, బుచ్చయ్య సత్తమ్మ, పాపారావు సత్తమ్మ, నారాయణ రావు అమృతమ్మ, చందర్ రావు సరోజన, లక్ష్మణరావు సరోజన, వెంకటేశ్వరరావు విమలమ్మ ,షష్టిపూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో కొడుకులు కోడండ్లు మనవాళ్లు మనవరాలు అందరూ ఆటపాటలతో డ్యాన్సతో సంబరాలు చేశారు ఇందులో బీజేపీ నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మల్క మోహన్ రావు, గంగాధర్ సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు

## పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు చేసినా మాజీ ఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) నవంబర్ 17.(నినాదం):** నిర్మల్ జిల్లా బైంసా భట్టిగల్లి కి ఆనుకొని ఉన్న అతి పురాతన శుద్ధ వాగు శివాలయం, దేవాలయానికి చాలా సంవత్సరాలు ఎవరు పట్టించుకోకుండా చేసిన, పాలన వలన ఇప్పుడు ఉన్న పాలకులు ఏమి చేయకపోవడంతో ఆ పరమశివుని దయవల్లే మంచి గుణం ఉన్నటువంటి కల్మషం లేని నాయకుడిని ఆ పరమశివుని దయా కృప వల్ల అన్ని నేనున్నానని ముందుకు వచ్చన ముదోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ పరమశివుని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సిసి రోడ్డును మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు .

# వరి కొనుగోలు కేంద్రాలన్ని వెంటనే ప్రారంభించాలి

- -వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ చేయాలి
- -వడ్లు రవాణా చేసే అన్ని వాహనాలను జియో ట్యాగింగ్ చేయాలి
- -కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్ లు తప్పనిసరిగా వాడాలి
- -కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) జిల్లాలో నిర్ధారించిన వరి కొనుగోలు కేంద్రాలను అన్నింటిని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలుపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పానగల్ మండలంలో కోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని,ఐకెపి,సహకార సంఘం వారు సమన్వయం చేసుకొని వెంటనే కొనుగోలు కేంద్రాలుప్రారంభించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో వరి కోగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం,రైతు వివరాలను వెంటనే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి రైతుకు సత్వరమే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు కొనుగోలుచేసిన ధాన్యానికి, ఆన్లైన్ లో చేసిన డేటా ఎంట్రీ కి పొంతన లేదని, డేటాఎంట్రీ అంత ఆలస్యం ఎందుకు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు తూకం చేసుకొని మిల్లుకు పంపిన వెంటనే రైతుకు డబ్బులు పడే విధంగావెంట పడాలని ఇదే ప్రధాన బాధ్యత అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 291కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 13,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేయడం జరిగిందని, అందులో 10,682 మెట్రిక్ టన్నులు మిల్లులకు తరలించి6,000 మెట్రిక్ టన్నులకు మాత్రమే ఆన్లైన్ ఎంట్రీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 876 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు డబ్బులు పడే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో నిబంధనల ప్రకారమే కొనుగోలు చేయాలని, ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా వాడే విధంగాచూడాలన్నారు. నాణ్యమైన వడ్లు ఇస్తే మిల్లర్లు ఒక్క గ్రాము కూడా తరుగు తీయకుండా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. వడ్లు తరలించే అన్ని వాహనాలకు జియో ట్యాగింగ్ చేయాలని, సేకరించిన వడ్లు ఉంటే కేటాయించిన మిల్లులో ఉండాలి లేదంటే గోదాములో ఉండాలి తప్ప పక్కదారి పట్టడానికి వీలు లేదన్నారు.మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని,బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్లు ప్రైవేట్ మిల్లింగ్ సైతం చేసుకోడానికి వీలు లేదన్నారు.బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులను వెంటనే సీజ్ చేయాల్సిందిగా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు.వరి కొనుగోలుప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని,అలసత్వం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, జిల్లా కోఆపరేటివ్ అధికారి రాణి, ట్రాన్స్పోర్ట్ అధికారి మానస, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది తదితరులు సమీక్ష సమావేశంలోపాల్గొన్నారు.

## వయోవృద్ధుల హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలి




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) :** వయోవృద్ధుల హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్డీవో ధరూరు సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి కె.సుధారాణి ఆధ్వర్యంలో వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా ఆర్డీవో దరూరు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన వయోవృద్ధుల(ఎంబ్ల్యూపిఎస్సీ యాక్ట్ -2007) చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వయోవృద్ధుల మెయింటెనెన్స్ ట్రిబ్యునల్ దరఖాస్తు స్వీకరించిన ట్రిబ్యునల్ 90 రోజుల వ్యవధిలో పిల్లలకు నోటీసులు పంపించి అధికారులచే విచారణ, వాదనలు, సాక్షులు, సేకరించి పోషణ ఖర్చులు ఉత్తర్వులు జారీ చేయబడుతుందని తెలిపారు. అంతేగాకుండా తల్లిదండ్రులు వృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది, పోషణ ఖర్చు అంటే ఏమిటి, తల్లిదండ్రులు వయోవృద్ధులు వారి పోషణ నిమిత్తమై దరఖాస్తులు ఎక్కడ, ఎవరికీ సమర్పించాలి, గిఫ్ట్ డిడి అంటే ఏమిటి, అనే విషయాలపై క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ నుంచి బాలయ్య, చీఫ్ ఎల్ ఏడిసి రఘు, అసిస్టెంట్ ఎల్ ఏ డి సి, వనపర్తి సిడిపిఓ, వయోవృద్ధుల కమిటీ మెంబర్స్ నాగేంద్రం, చిన్నమ్మ థామస్, నరసింహ గౌడ్, ఖమర్ రహ్మాన్, అమీర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్న ఐక్యత ఫౌండేషన్





- -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,
- -టాస్క్ సి ఓ ఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- 300 మంది మహిళలకు ఉద్యోగావకాశాల కల్పన

**కల్వకుర్తి, నవంబర్ 17 (నినాదం) :** మహిళలకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. సోమవారం తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి, ఆమనగల్, మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూ ల ప్రక్రియ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా కంపెనీని సందర్శించి మహిళలకు అభినందనలు తెలిపిన ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుంది,ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్ర పోషించగలుగుతున్నారు, సమాజంలో మరింత గౌరవం,గుర్తింపు లభిస్తుందన్నారు. ఒక మహిళ ఉద్యోగంలో చేరడం అంటే,ఆమె ఒక్కరే కాదు,ఒక కుటుంబం మొత్తానికి గొప్ప ఆర్థిక భరోసానిస్తున్నట్టు అని తెలిపారు. ఇప్పటికే 300 మంది ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముందు ముందు ఇంకా కొనసాగిస్తామని తెలియజేశారు.ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్ పాల్గొన్నారు.

## కిషన్ రావు పల్లి నుంచి భూపాలపల్లి పనులు ప్రారంభం



**మల్హర్, నవంబర్17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కిషన్ రావుపల్లి నుండి భూపాలపల్లి సంబంధించిన నూతన రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ చింతల మలహల్ రావు రోడ్డుకు అడ్డుగా ఉన్న మొక్కలను తొలగించూ పనులు ప్రారంభించారు ఇందులో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఒకే కుటుంబానికి చెందిన18 మంది మృతి బాధాకరం

### -టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఎంఎ. ఖాదర్ పాష



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం):** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విద్యానగర్ మార్క్స్ భవన్ సమీపంలోని నజీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది సజీవ దహనం కావడం బాధాకరమని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఎ.ఖాదర్ షాష అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నజీరుద్దీన్ తన కొడుకు, ఇద్దరు కూతుర్లు, భార్య, కోడళ్ళు, మనవలు, మనమరాళ్లతో కలిసి ఈనెల తొమ్మిదిన సౌదీలోని ఉమ్రా యాత్రకు వెళ్లారని చెప్పారు.15 రోజుల పాటు యాత్ర ఉండగా ఆదివారం అర్ధరాత్రి సౌదీలో వీరు ప్రయాణిస్తున్న బస్సు డీజిల్ ట్యాంకర్ ను ఢీకొట్టడంతో బస్సులో ఉన్న యాత్రికులు అందరూ అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారని అన్నారు. వీరిలో హైదరాబాద్ నగరంలో ఒకే కుటుంబానికి చెందిన18 మంది ఉండటంతో వారి సమీప బంధువులలో, బస్తీ వాసులలో విషాదం నెలకొన్నదని పేర్కొన్నారు. నసీరుద్దీన్ నివాసముంటున్న ఇంటికి పలువురు ప్రముఖులు వచ్చి వారి సమీప బంధువులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు.ఈ బస్తీలో నివాసముండే నసీరుద్దీన్ కుటుంబం బస్సు ప్రమాదంలో మృతి చెందడం విషాదకరమని, ఈ సంఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు క్యాబినెట్ మీటింగ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు.ఆ కుటుంబాలకు ప్రభుత్వపరంగా వెంటనే చర్యలు చేపట్టి వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఖాదర్ పాష కోరారు

## బాసర లిఫ్ట్ ఇరిగేషన్ కు మహర్దశ ఎమ్మెల్యే చొరవతో తక్షణ పునరుద్ధరణ



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) నవంబర్ 17.(నినాదం):** ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విన్నపం మేరకు రాష్ట్ర ప్రభుత్వం బాసర లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్దరణ కోసం అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని 1 కోటి 17 లక్షల 80 వేల రూపాయల నిధులను మంజూరు చేసింది. దీనికి సంబందించిన జి. వో. ను ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసింది. లిఫ్ట్ పునరుద్దరణ కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయకట్టు రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హరహరపుత్ర అయ్యప్ప సన్నిధిలో కొనసాగుతున్న నిత్యన్నదానం

**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 42వ రోజు మంగళవారం 200 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా కోదాడ పట్టణానికి చెందిన సాతులూరి మణికుమార్ - కృష్ణకుమారి దంపతులు, వారి కూతురు, కుమారులు వెన్నెల, రాకేష్, తల్లి హనుమాయమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు గురుస్వామి, పాలిక నరసింహారావు, పి. నరసింహారావు ఐతనబోయిన వెంకటేశ్వర్లు,పాలిక సైదులు,,ఈదుల సత్యం,కొమెర వెంకన్న, మధు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినం



**కోదాడ/మునగాల(నినాదం):** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు ముకుందాపురంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో సోమవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు అనాధలు వృద్ధులకు పండు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్ పేదలకు సేవ చేసే నాయకుడని ఆయన భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు

## నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణం పై తగు చర్యలకు వినతి

### -నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి



**కీసర, నవంబర్ 17, (నినాదం) :** కీసర మండలం, నాగారం పురపాలక సంఘం పరిధిలో సర్వేనెంబర్ 130 అక్రమ నిర్మాణం పై మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ప్రజావాణిలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, నాగారం మున్సిపల్ పరిధిలో సర్వేనెంబర్ 133 ప్లాట్ నెంబర్ 5, 6, 7, 8, 9 లో సుమారు 1601 గజాల స్థలం ఇందులో ఫ్లాటు నెంబర్ 9 దాదాపు 332 గజాల డొమెస్టిక్ పర్మిషన్ తీసుకొని అన్ని ప్లాట్లని జతచేసి నిర్మాణం జరుగుతుందని, ఎటువంటి సెట్ బ్యాక్ లు లేకుండా నాగారం నుండి రాంపల్లి మెయిన్ రోడ్ లో నిర్మాణం జరుగుతుందని, దీనిని తక్షణమే నిలుపుదల చేయవలసిందిగా కోరుచున్నామని తెలిపారు. గతంలో 3/ 11/ 2005 నాడు ప్రజావాణిలో కూడా దరఖాస్తు చేయడం జరిగిందని, ఇప్పటివరకు నాగారం మున్సిపల్ కమిషనర్ నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో అందువుగాను ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 17. (నినాదం) :** నిర్మల్ నియోజక వర్గంలో చికిత్స కోసం ఇబ్బందులు ఎదుర్కొం టున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలేటి మహే శ్వర్ రెడ్డి ముందుకు వచ్చారు. గురు వారం ఆయన నిర్మల్ నియోజకవర్గంలోని, నిర్మల్ రూరల్, మామడ, దిలావర్‌పూర్, లక్ష్మణ చందా, సోన్ నర్సాపూర్, మండలాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపించేశారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
18 నవంబర్ 2025


## ల్యాండ్ ఆర్డర్ పై ప్రత్యేక నిఘా.....

**సుల్తానాబాద్ ఎస్సైగా చంద్ర కుమార్......**



సుల్తానాబాద్, నవంబర్ 17(నినాదం): లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక నిఘా ఉంటుందని సు ల్తానాబాద్ నూతన ఎస్సై చంద్రకుమార్ స్పష్టం చే శారు.గతంలో ఇక్కడ పనిచేసిన శ్రవణ్ కుమార్ రామగుండం విఆర్ కు బదిలీ అయ్యారు.ఈ సం దర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ, శాంతి భ ద్రతల పరిరక్షణ దేయంగా పనిచేస్తానని, ఫ్రెండ్లీ పోలీస్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘిస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. అదేవిధంగా ఆపద సమయంలో 100 డయల్ చేయాలని, ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే నే రుగా సమాచారం అందజేయాలని ఆయన అన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ దాసరి వేణు..



**సుల్తానాబాద్, నవంబర్ 17(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ సు ల్తానాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఆదనపు కలెక్టర్ దాసరి వేణు ఆకస్మిత తనిఖీ చేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయాన్ని ందర్శించారు. ఈ సందర్భంగా వివిధ కొను గోలు కేంద్రాలలో45వేల క్వింటల్స్ పైగా ధాన్యం కొనుగోలు చేసినందుకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## కుల దురంకార హత్య చేసిన, "నిందితులను ఎన్కౌంటర్ చేయాలి"

**–ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్.**



**చేవెళ్ల, నవంబర్ 17(నినాదం):** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్, నియోజకవర్గం ,ఫరూక్ నగర్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నెల రోజుల క్రిందట ఎర్ర రాజశేఖర్ భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకున్నారని దీనిని జీర్ణించుకోలేని అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ మాటుగాసి మాట్లాడుకుందాం రా అని పిలిచి నవాబుపేట అటవీ ప్రాంతంలో విపరీతంగా కొట్టి హత్య చేసి సజీవ దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని చెప్పారు రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని అన్నారు . ఇటీవల కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కోడలునీ మామ హత్య చేయటం, షాద్ నగర్ లో అన్నను హత్య చేయటం దారుణమన్నారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని అన్నారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారని అన్నారు. ఇలాంటి కుల దురాహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు ఇక ముందర మేజర్ అయిన ప్రతి యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుని స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు దానిని ఎలా ఉల్లంఘిస్తారని చెప్పారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు.

రాజశేఖర్ జీవిత సహచరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి 1కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కిడ్నాప్ కేసు మాత్రమే కాకుండా హత్యానేరంతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు తెరుపల్లి ప్రవీణ్ ,జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు కావలి గణేష్ ,సీనియర్ అంబేద్కర్ వాదులు బేగరి సత్తయ్య, ఎంజాల యాదయ్య, సున్నపు నర్సింలు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ, గురుకుల భవనాలు మారొచటికి తరలించడం అవమానకరం



కొడంగల్, నవంబర్ 17 (నినాదం): మెడికల్ కాలేజీ, గురుకుల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం మరోచోటకు తరలించడం కొడంగల్ ప్రజలను అవమానిచ్చినట్లే అని కొడంగల్ ప్రజలు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విదంగా ప్రణాళికలు మార్చుకోవడం సరికాదన్నారు.కేడీపీ జేఏసీ ఆదర్యంలో సోమవారం కొడంగల్ స్థానిక ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేదుకు పట్టణం లోని ఓ కాలనిలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రజాభిప్రాయం సేకరించారు ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ, ఇప్పటికైనా ముఖ్యమంత్రి పునరాలోచించి శంకుస్థాపన చేసిన చోటనే పనులు కొనసాగించాలి అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.నియోజక వర్గ కేంద్రమైన కొడంగల్ పట్టణం లో మెడికల్ కాలేజీ, గురుకుల భవనాలు తో పాటు మరికొన్ని ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే కొడంగల్ అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయం చెబుతున్నారు. ఈ కార్యక్రమం లో కేడిపి జేఏసీ కో కన్వీనర్ లు గంటి సురేష్ కుమార్,స్ ఎం గౌసన్ ఎర్రన్ పల్లి శ్రీనివాస్, మసాని వెంకటయ్య, బస్వారాజ్,విహార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**వెల్దటూర్, నవంబర్17 (నినాదం న్యూస్):** మండల నూతన ఎస్సై గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ కుమార్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇతర మండల,పట్టణ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారుఈ సందర్భంగా నూతన ఎస్సై ని శాలువాతో ఘనంగా సత్కరించారు.మండలంలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు ఎల్లవేలలా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మురళి,ఉదయ్,సందీప్ రెడ్డి,ప్రవీణ్, అజయ్,సంతోష్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## గచ్చుబావి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**కల్వకుర్తి, నవంబర్ 17 (నినాదం) :** భక్తులకు అవసరమైన వసతులు కల్పించడంతోపాటు, పురాతన ఆలయం గచ్చు బావి అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. అతి పురాతన శివాలయం వద్ద ఉన్న గచ్చు బావిలో పేరుకపోయిన మట్టితీత, బావి పరిసరాలను శుభ్రం చేసే పనులు గతవారం రోజులుగా శ్రమదానం చేస్తు శివ భక్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, పట్టణ యువత ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో పరిశీలించి, శ్రమదానంలో పాల్గొన్నారు. ఆనంతరం మాట్లాడుతూ పురాతన ఆలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆలయ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహ్మమద్ షేక్,మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్,మాజీ కౌన్సిలర్ల గోరటీ శ్రీను, ఎజాస్, పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకాంత్, నాయకులు సంజీవ్ యాదవ్, చిన్న రాంరెడ్డి,పాండురంగారెడ్డి, జమ్ముల శ్రీకాంత్, దున్న భాస్కర్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ లో గ్లోబల్ సమ్మిట్‌కు స్థలం పరిశీలించిన భట్టి విక్రమార్క.

**సర్వే నెంబర్ 453, 454 లోని ప్రభుత్వ భూముల వివరాలు తెలిపిన కలెక్టర్.**

**దుండిగల్ లో గ్లోబల్ సమ్మిట్ డిసెంబర్ 8,9 తేదీల్లో సమ్మిట్.**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (నినాదం):** తెలంగాణను పెట్టుబడులకు స్వర్గ ధామంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇందులో భాగంగా డిసెంబర్ 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు హైదరాబాద్ లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. రాష్ట్రాన్ని ఒక ప్రధాన ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా ప్రాజెక్ట్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం రెండు రోజుల తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహనకు ఏర్పాట్లు చేస్తుంది. ఈ సమ్మిట్లో పారిశ్రామికవేత్తలు, ప్రపంచ పెట్టుబడిదారులు, ఐటీ నిపుణులు, దౌత్యవేత్తలు సహా 1,300 మందికి పైగా పాల్గొంటారని భావిస్తుండగా ఇందు కోసం భారీఎత్తున స్థల సేకరణ చేస్తున్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డుకు అతి సమీపంలో స్థల సేకరణ కోసం ప్రభుత్వం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ లో సర్వే నెంబర్ 453, 454లో ప్రభుత్వ స్థలం 574 ఎకరాలు అందుబాటులో ఉండడటంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి 453, 454లో ఉన్న ప్రభుత్వ స్థలం వివరాలను ఉపముఖ్యమంత్రి కి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, టి జి ఐ ఐ సి అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. దుండిగల్ కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వస్తున్నా రన్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు స్థల పరిశీలన స్థలానికి భారీ ఎత్తున చేరుకున్నారు. మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మాజీ సర్పంచ్ గణేష్ తదితరులు డిప్యూటీ సిఎం బట్టికి శాలువా కప్పి స్వాగతించారు.

## పేదోడి సొంతఇంటి కల సహకారం చేస్తున్నాం :భీమ్ భరత్





చేవెళ్ళ నవంబర్17(నినాదం): పేదోడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామమంలో గ్రామ వాసి, కుమ్మరి వేణు, సోదరులు శ్రీనివాస్ వారి నూతన గృహ ప్రవేశం, శంకర్పల్లి మండలం లోని చందిప్ప గ్రామంలో మొగులయ్య లక్ష్మి కి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని ప్రారంభించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం సంకెపల్లి గూడ గ్రామం లో శ్రీ ఆంజనేయ స్వామివారి దేవాల యంలో శ్రీ మహా శివ లింగ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కొమర బండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... సొంతిల్లు ఓ భరోసా మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని.. అసంతృప్తి అనేదే ఉండదని గట్టి నమ్మకం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ జాతీయ నాయకులు అనంతరెడ్డి షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , నర్సింలు షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, శంకర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి.నరేంద్ర గూడ గ్రామ మాజీ సర్పంచ్ ముక్కు రవి కుమార్ , మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యం కొమర బండ సుభాష్, మాధవ రెడ్డి , నర్సింలు , ప్రవీణ్ , ఎంపీటీసీ అశోక్ , నరసింహ రాజు శంకర్, శ్రీనాథ్ , సమీ, శివ ప్రశాంత్ రెడ్డి సేవాదళ్ మండల నాయకులు ఈశ్వర్ , శంకర్ , మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉన్నా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజావాణిలో ఎంపీడీవో కు వినతి పత్రం అందిస్తున్న సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను**




**పాలేరు నవంబర్.17.( నినాదం):** తిరుమలా యపాలెం మండలంలో ప్రజా సమస్యలపై ప్రజల పరిష్కరించాలని సోమవారం ప్రజావాణి లో ఎంపీడీవో శీలార్ సాహెబ్ కు సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఎంపీడీవో కు, అందించారు.తిరుమలాయపాలెం మండలంలో ప్రధాన సమస్యలు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని 1200 మంది ఉన్నా ఇంతవరకు పెన్షన్లు మంజూరు కావటం లేదని అట్లాగే మండలములో విద్యార్థుల కనుగుణంగా ఉపాధ్యాయులు నియమించాలని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలని రోడ్డు పక్కనే ఐటిఐ కళాశాలను నిర్మించాలని మాతా శిశు కేంద్రీ ఆస్పటల్ ను ఏర్పాటు చేయాలని భక్త రామదాసు ద్వారా చెరువులకు లింకు కాలువలు ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యలతో కూడుకున్న మెమోరాన్ని ఎంపీడీవో కు సమర్పించడం జరిగింది ఈ యొక్క సమక్షల సాధన కోసం నీకు సంవత్సరా లుగా ఉద్యమం చేస్తున్న సమస్యలు పరిష్కారం కావ ట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో యొక్క సమస్యలకు పరిష్కారం చూపించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బంధారపు సైదులు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు లక్ష్మీనారాయణ పాలేరు డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు గాదె వరుణ్ కుమార్ కొమ్ము నాగేశ్వరరావు వెంకట్ రెడ్డి దొండేటి నిర్మల్ రావు సుందరయ్య ఉమేష్ రెడ్డి మండల సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ భీష్ముడు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు..

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు అర్జున్.**



**జమ్మికుంట, నవంబర్ 17 (నినాదం)** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రస్థానానికి కొత్త దిశను చూపించిన నిబద్ధత కలిగిన నాయకుడు, ప్రజాసేవలో నిస్వార్థంగా పనిచేసే మాజీ మంత్రి, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు రాజకీయ భీష్ముడు లాంటివారని, ఆయనకు నేడు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం గర్వంగా ఉందనీ హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. దేశ సేవలో ఇండియన్ ఆర్మీలో కీలక బాధ్యతలు నిర్వహించి, తరువాత రాజకీయ రంగంలోనూ అదే క్రమశిక్షణ, ధైర్యం, దూరదృష్టితో ముందుకు సాగిన నాయకుడు కెప్టెన్ అని అన్నారు. ఆయన తెలంగాణ ఉద్యమ ప్రారంభ దశలనుంచి కీలక పాత్ర పోషించి, టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ బలోపేతానికి తన సేవల్ని అంకితం చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలను ధైర్యంగా మాట్లాడి, రాష్ట్రాభివృద్ధి పట్ల కట్టుబాటు చూపుతూ ఎన్నో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారనీ అర్జున్ గుర్తు చేశారు. విద్యా అభివృద్ధి, సామాజిక సేవ, యువతను ప్రోత్సహించడం, ప్రతి రంగంలో ఆయన చూపిన దిశా నిర్దేశం ఆదర్శప్రాయమైనద న్నారు. అందుకే ఆయన్ని ప్రజలు ప్రేమతో "రాజకీయ బేష్ముడు" అని పిలుస్తున్నారనీ ఈ సందర్భంగా, తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ వీ అర్జున్ పేర్కొన్నారు. కెప్టెన్ వి లక్ష్మీకాంతరావును కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కెప్టెన్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, మరెన్నో రాజకీయ విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

**మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య**



**జమ్మికుంట, నవంబర్ 17 (నినాదం):** వీణవంక మండల కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో "బీసీల హక్కులు బీసీలకు దక్కాలి", "బిసి రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే" అనే నినాదాలతో బీసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ వీణవంక మండల కేంద్రంలో జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి స్థానిక సంస్థల చట్టసభల్లో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు కోర్టులు అడ్డు రానీ విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలి. రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెరగాలి ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు కావాలి బీసీ లలో ఎబీసీడీఇ వర్గీకరణ విద్య ఉద్యోగ రంగాల్లో నే కాదు రాజకీయ రంగాల్లో కూడా ఉండాలి అన్ని స్థానాల్లో అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాలి. ఈ డిమాండ్లతో 19 వ తారీకు బుధవారం రోజున దినేష్ కన్వెన్షన్ హాల్లో ప్రత్యేకమైన సదస్సు నిర్వహిస్తున్నారని దానిని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటి సామ్రాజ్యం, గెల్లు కొమురయ్య భానుచందర్, హరీష్ వర్మ, మహేందర్ కుమార్, రాజయ్య, ఐలయ్య, ముజ్జు కిరణ్ నరేష్ రాధాకృష్ణ రాయమల్లు మొండయ్య తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కబడ్డీ సెలెక్షన్స్



**భీమాదేవరపల్లి, నవంబర్ 19 (నినాదం):** భీమాదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల పరిధిలో జూనియర్ బాల, బాలికల కబడ్డీ జోన్ సెలెక్షన్స్ ఈ నెల 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కొత్తకొండ హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు జోన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్ తెలిపారు.సెలెక్షన్స్‌కు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్ కార్డు, 10వ తరగతి మెమో తీసుకురావాలని సూచించారు. 18-01-2006 తరువాత జన్మించి ఉండటం అర్హతగా పేర్కొన్నారు. బాలుర బరువు 70 కేజీలకు, బాలికల బరువు 65 కేజీలకు మించకూడదని జోన్ కమిటీ స్పష్టం చేసింది.ఈ సెలెక్షన్స్‌లో ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 23న హనుమకొండ జిల్లా పరిషత్ హై స్కూల్, వేలేరు లో జరగనున్న జిల్లా స్థాయి జూనియర్ బాల%-%బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు అని జోన్ కార్యదర్శి పచ్చునూరి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మూడు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తమ తమ మండలాలకు చెందిన క్రీడాకారులను సెలెక్షన్స్‌కు తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఎస్. రవీందర్, ఏ. శ్రీనివాస్, ఎం. కర్ణాకర్, ఎస్. నాగరాజు (పీఈటీలు) పాల్గొన్నారు.

## జాతీయ మహిళా అధ్యక్షురాలికి ఘన స్వాగతం



**చేవెళ్ల నవంబర్ 17(నినాదం):** జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కల్కలాంబ సోమవారం తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ హైదరాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల వివరాల సేకరణ



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) : కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ ఏసీపీ ఆధ్వర్యంలో నగరంలోని వన్ టౌన్ పరిధిలో గల అపరిచిత వ్యక్తుల వివరాలను సోమవారం సేకరించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్, హాస్పిటల్స్, చౌరస్తా, షాపింగ్ మాల్స్, రోడ్డు పక్కన ఉండే అనాథలు, భిక్షాటన చేసేవారు, లేబర్స్, అపరిచిత వ్యక్తుల వివరాలను సేకరించారు. వారికి సంబంధించిన రక్త సంబంధిలకుల వివరాలు తెసుకుని ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి, టౌన్ సీఐ, రూరల్ సీఐ, డివిజన్ ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## రవాణా మంత్రినికి వినతి పత్రం ఇచ్చిన ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్



**కరీంనగర్, నవంబర్ 17(నినాదం):** కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గంలో గల తిమ్మాపూర్ రవాణా కార్యాలయంలో డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ పూర్తి, మరమ్మత్తు కోసం నిధుల విడుదల చేయాలని కోరుతూ, కరీంనగర్ రీజినల్ ట్రాన్స్పోర్ట్ మెంబర్ పడాల రాహుల్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. జిల్లా రవాణా కార్యాలయ ప్రాంగణంలో, తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన శాస్త్రీయ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ నిధుల కొరత కారణంగా నిరుపయోగంగా ఉంది. ట్రాక్‌ను క్రియాత్మకంగా మార్చడానికి, డ్రైవర్లకు డ్రైవింగ్ పరీక్షలను నిర్వహించడానికి, కొన్ని మరమ్మతులు పనులు అవసరం.జిల్లా ఆర్ అండ్ బి అధికారి డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ మరమ్మత్తు కోసం ఇచ్చిన సూచనల మేరకు దెబ్బతిన్న కర్బ్‌లను సరిగ్గా పరిశీలించి, గతంలో ట్రాక్‌ను డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించడానికి యోగ్యమైనదిగా మార్చారు, కానీ ప్రస్తుతం ఆ ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్న కారణంగా ట్రాక్ మరమ్మతుల కోసం, డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ పనులను చేపట్టడానికి అదనంగా 50 లక్షల రూపాయలు నిధులు అవసరమని పేర్కొన్నారు. ఈ పనుల నిర్వహణ కోసం నిధులను విడుదల చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, ఇది కొత్త డ్రైవింగ్ లైసెన్స్‌లు కోరుకునే వ్యక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని, మన ప్రాంతంలో రహదారి భద్రతను పెంచుతుందని తెలియజేస్తూ, అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని పడాల రాహుల్ రవాణా మంత్రికి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరినారు.

## బతికినా తెలుగుదేశమే సచ్చినా తెలుగుదేశమే..

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కళ్యాడపు ఆగయ్య గుండెపోటుతో మృతి**



**కరీంనగర్, నవంబర్ 17(నినాదం):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి స్వర్గీయ నందమూరి తారక రామారావుకి కరుడుగట్టిన వీర అభిమానిగా పేరుగాంచిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అన్న ఎన్టీఆర్ అభిమాని కల్యాదపు ఆగయ్య సోమవారం రోజున ఉదయం గుండెపోటుతో మరణించారు. మరణ వార్త తెలిసిన వెంటనే జిల్లా తెలుగుదేశం పార్టీ, తీవ్ర దిగ్భ్రాంతి చెందింది. జిల్లా పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చెసి శ్రద్ధాంజలి గటించారు. ఆగయ్య మృతికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, బక్కని నర్సింలు, నన్నూరు నర్సిరెడ్డి తదితరులు తమ సంతపాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి ఏనలేని సేవలు అందించిన గొప్ప సీనియర్ నాయకులు కళ్యాణపు ఆగయ్య మన మధ్య లేకపోవడం బాధాకరం. ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడిని పార్టీ కోల్పోవడం దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నాము.అన్నారు. కీర్తిశేషులు స్వర్గీయ కళ్యాణపు ఆగయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలుగు దేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ తరపున తెలియ జేయడమైనది.ఆగయ్య అంత్యక్రియలువారి స్వగృహం కాపువాడ నుండి మాండవ్య నది కేబుల్ బ్రిడ్జి వద్ద అంత్యక్రియలు నిర్వహించబ డును. కావున తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ అభిమానులు ఈ అంతక్రియల కార్యక్రమంలో పాల్గొనగలరని కోరిన వంచ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
18 నవంబర్ 2025


## ఎంపీడీవోకు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం



మల్లాపూర్, నవంబర్ 17 (నినాదం) : ఇటీవలే మల్లాపూర్ మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ ను మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, నాయకులు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, నూతిపెల్లి రాజు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బస్సు జాతను విజయవంతం చేయండి

### సి పి ఐ నాయకులు అధరి శ్రీనివాస్



బీమదేవరపల్లి, నవంబర్ 17 (నినాదం): భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది మహాసభలను ఖమ్మంలో విజయవంతం చేయడానికి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు జాతకు ముల్కనూరు కేంద్రంలో ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ నెల 15న కొమరం భీం జిల్లా జోడేఘాట్ల నుంచి ప్రారంభమైన జాత ఈ రోజు మధ్యాహ్నం ముల్కనూరుకు చేరుకుంది. జాతకు సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కలపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ శంకర్ ముఖ్యంగా సందర్శించారు. నేతల బృందం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ జాత మంగళ వారం భీమదేవరపల్లి మండలంలోకి ప్రవేశించనుంది. శతాబ్ది మహాసభల విజయవంతానికి ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా చేపట్టిన ఈ జాతపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, బీమదేవరపల్లి మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండల కార్యదర్శి ఆదరి రమేష్, బోడ బాలరాజు, ఖమ్మంపల్లి కిషోర్, కొండ చరన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణికి 20ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) :** పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలను నుంచి వచ్చిన ఫిర్యాదుదారు నుంచి 20 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని అన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

## బిఆర్ఎస్వీ నేత అఖిల్ గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**జమ్మికుంట, నవంబర్ 17 (నినాదం) :** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి నేత రాపర్తి అఖిల్ గౌడ్ తండ్రి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి. పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అఖిల్ గౌడ్ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు అత్యంత ఆప్తుడైన అఖిల్ గౌడ్ తండ్రి ఆకస్మిక మరణం బాధాకరమని ఆయన మృతిని జీర్ణించుకోలేక పోతున్నానని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అఖిల్ గౌడ్ ను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాజీ



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందే శ్రీనివాస్ వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల తిరుపతిరెడ్డి మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

### చోల్లేటి కిషన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు..
### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్

హుజరాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సోమవారం ఆయన నివాసానికి చేరుకొని కిషన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషన్ రెడ్డి మృతి బాధాకరమని ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని వారు అన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీనివాస్ ఎస్సీ కార్పొరేషన్ మజి చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి..

-అన్ని డాక్యుమెంట్‌లు వున్నా కబ్జా చేశారని ఆరోపణలు.
-టీఎన్జీవోస్ ముసుగులో కబ్జా ప్రయత్నం.
-నాన్ లోకల్ పేరుతో బెదిరింపులు

**ఖమ్మం, నవంబర్ 17(నినాదం):** తాము అన్ని డాక్యుమెంట్లు తో పక్కాగా పట్టా భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సదరు భూమి తమదని టీఎన్జీవో నాయకులు తమపై దౌర్జన్యం చేస్తున్నారని భూబాధితులు రోడ్ల మహేందర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, కళ్ల సురేందర్ రెడ్డిలు ఆరోపించారు. ఖమ్మం నగర పరిధిలోని మాజీ జెడ్పిటిసి వీరు నాయక్ కార్యాలయం ఆవరణంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ టీఎన్జీవోస్ ముసుగులో తమను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మహేందర్ రెడ్డి విజయేందర్ రెడ్డి దీనికి సంబంధించిన వివరాలు తెలిపారు హనుమకొండ జిల్లా వడ్డేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 41 లో తాము ఎర్ర జగన్ మోహన్ రావు వారసుడు అయిన ఎర్ర సంతోష్ కుమార్ అనే వ్యక్తి నుండి 2005 లో 2000 గజాల స్థలం కొనుగోలు చేశామన్నారు. అనంతరం 2007లో కల్లా సురేందర్ రెడ్డి అనే వ్యక్తికి 2000 గజాలు విక్రయించామన్నారు కాగా హనుమకొండ జిల్లాలోని వడ్డేపల్లి లో 2013లో టీఎన్జీవోస్ డెవలప్మెంట్ కాలనీ పేరుతో టీఎన్జీవో స్ జిల్లా అధ్యక్షుడు కే రవీంద్రరావు ప్రధాన కార్యదర్శి డి కిషోర్ నాయక్ కలిసి సర్వే నెంబర్ 41 లో ఉన్న భూమి తనకు ప్రభుత్వం కేటాయించిందని అందులో సుమారు 3000 గజాల స్థలం ఉందని అంటున్నారు. కానీ వారి దగ్గర ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా తమ స్థలం పైకి వస్తున్నారని బాధితులు రోడ్ల మహేందర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ఆవేదన వ్యక్తం చేశారు.



తమ వద్ద అసలైన డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ అవి నకిలీవని ప్రచారం చేస్తూ తమ భూమి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. అధికారుల ముసుగులో రెవెన్యూ ఇతర శాఖ అధికారులను లోభర్చుకొని ,వారు బెదిరిస్తూ తమను భయభ్రాంతులను చేస్తున్నారని అన్నారు. 2010 లో తాము తమ స్థలంలో ఒక షెడ్డు వేసుకుంటే దానికి టీఎన్జీవో నాయకులు రంగులు వేసి లైబ్రరీ ఉందని మభ్య పెడుతున్నారని బాధితులు తెలిపారు. గతంలో మేమే ఆ షెడ్డును నిర్మించడం జరిగిందని అన్నారు. మా దగ్గర ఇప్పటికీ షెడ్డు ఫొటోస్ కూడా ( పాతవి) మా దగ్గర ఉన్నాయని అన్నారు. వారసత్వంగా వస్తున్న



భూమిని టీఎన్జీవోస్ కి ఇచ్చారని తప్పుడు డాక్యుమెంట్లు చూపెడుతూ తమను భయభ్రాంతులను చేస్తున్నారని అన్నారు. నగరం విస్తరించడంతో పాటు కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న మా భూములపై టీఎన్జీవో నాయకులు కన్ను పడిందని, ఆ భూమి ఏదో విధంగా కబ్జా చేయాలనే ఆలోచనతో టీఎన్జీవో సంఘంలోని కొంతమంది వ్యక్తులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి మాపై నిందలు మోపుతున్నారని అన్నారు. ఈ విషయంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు

అన్ని డాక్యుమెంట్ చూసి కొనుగోలు చేశాను. ( కళ్ళ సురేందర్ రెడ్డి ) వడ్డేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 41 లో ఉన్న భూమిని దాని కొనుగోలు చేశాను. అమ్మిన వారి దగ్గర నుండి భూమికి సంబంధించిన డాక్యుమెంట్ను పరిశీలించి భూమిని కొనుగోలు చేశాను. కానీ టిఎన్జీవో నాయకులు వచ్చి ఈ భూమి మాది అని, ప్రభుత్వం మా కేటాయించినది అని మాపై దౌర్జన్యం చేస్తున్నారు. న్యాయపరంగా ఈ భూమి విషయంపై న్యాయస్థానం ఇరువురి భూమి డాక్యుమెంట్ చూసి న్యాయం చేస్తుందని భావిస్తున్నాను . వారి దగ్గర ఉన్న డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించకొండా, మా భూమి పైకి వచ్చి మాపై దౌర్జన్యం చేయడం న్యాయం కాదని అన్నారు.

## సౌదీ దుర్ఘటనపట్ల కేంద్రం ప్రత్యేక దృష్టి

### సౌదీ ప్రభుత్వంతో సంపద్రింపులు చేస్తున్న కేంద్ర హెూం, విదేశాంగ శాఖ అధికారులు
### ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన కేంద్రం
### మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను అన్ని విధాలా ఆదుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి

కరీంనగర్, నవంబర్ 17(నినాదం) మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న భారతీయ యాత్రికుల బస్సు బదర్-మదీనా మధ్య ముఫరహత్ ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్ ను ఢీకొట్టిన ఘటనలో 42 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు సంబంధించి బాధితులకు సహాయం అందించేందుకు కేంద్రం యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధితులకు, మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయక చర్యలను సౌదీలోని భారత దౌత్యవేత్తలు ప్రారంభించారు. కరీంనగర్ పర్యటనలో ఉన్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ దుర్ఘటనపట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడారు. హెూంమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతోనూ మాట్లాడారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని సౌదీలోని భారత దౌత్యవేత్తలు తక్షణ సహాయక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 24ఐ7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 8002440003 (టోల్-ఫ్రీ), 0122614093, 0126614276, 0556122301 పేరిట హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేశామని, సహాయక



సహకారాల కోసం ఆయా నెంబర్లకు ఫోన్ చేస్తే తగిన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సౌదీ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందిస్తాం. బాధితులకు సహాయర్థం పైన పేర్కొన్న టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్ధించారు. భవిష్యత్తులో యాత్రికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

### అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో
## ఘనంగా నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు
### కేక్ కట్ చేసిన మల్లి బాబు యాదవ్ సింహాద్రి యాదవ్



**ఖమ్మం, నినాదం 17(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ విజయంతో గెలిచిన నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. నవీన్ యాదవ్ 42వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు కేక్ కట్ చేయడం జరిగింది. యాదవులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాల జరుపుకున్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడం జరిగిన రోజు నుండి రాష్ట్రంలోని యాదవులంతా నవీన్ యాదవ్ గెలుపుని కోరుకున్నారని, దానికి తగ్గట్లుగా జూబ్లీహిల్స్ లో రాజకీయాలు వర్గాల కతీతంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని, ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాష్ట్రమంతటా సంబరాలు జరుపుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో యాదవుల సమస్యల ను శాసనసభలో ప్రస్తావించడానికి గాను తప్పకుండా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరెన్నో పుట్టినరోజులు నవీన్ యాదవ్ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యాదవ మహిళా ప్రధాన కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి, జోనబోయిన పాపయ్య తోడేటి లింగరాజు, సత్తి వెంకన్న వాక దాని కోటేశ్వరరావు పొదిల భూపతి యాదవ్, బట్ట కోటేశ్వరరావు దొంతబోయిన రాంబాబు దొంత బోయిన ఉపేందర్, కన్నెబోయిన రవి యాదవ్ వడకళ్ల ప్రవీణ్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, నాగరాజు బత్తుల వీరబాబు, కోడి కిరణ్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున మరియు తదితర యాదవులు పాల్గొన్నారు.

### ప్రగతికి పట్టుకొమ్మలు
## పారిశ్రామికవేత్తలు !
### (18 నవంబర్ "జాతీయ పారిశ్రామికవేత్తల లేదా వ్యవస్థాపకుల దినోత్సవం" సందర్భంగా)

ఆర్థిక వృద్ధి, ఉద్యోగ కల్పన, సాంకేతిక ఆవిష్కరణల పురోగతి వెనుక ఉన్న చోదక శక్తి పారిశ్రామిక వేత్తలు అని గుర్తించాలి. భారతదేశంలో పారిశ్రామితవేత్తల లేదా వ్యవస్థాపకుల లేదా వ్యాపారవేత్తల లేదా ఎంటర్‌ప్రూనర్స్ ఆవిష్కరణలు, వారు ప్రదర్శించే మానసిక ధైర్యం, దేశ ఆర్థికాభివృద్ధిలో వారి భాగస్వామ్యం, తమ ఉత్పత్తులతో ప్రజల జీవనశైలినా సులభతరం చేయడం లాంటి ప్రధాన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. నూతనంగా స్టార్టప్‌లను స్థాపించి, బాలారిష్టాలను అధిగమించి, సవాళ్లకు సవాళ్లు విసిరి తమదైన శైలిలో పరిశ్రమలను గాడిలో పెట్టి , వందల కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిని కల్పించి, లాభాల పంటలను పండిస్తూ, దేశ సుస్థిరాభివృద్ధిలో పాలు పంచుకుంటున్న పారిశ్రామికవేత్తలు దేశానికి వ్యవసాయం తర్వాత స్థానాన్ని ఆక్రమించి, గౌరవ ప్రదంగా సమాజంలో గుర్తింపు పొంది మనకు ఆదర్శంగా నిలుస్తున్నారు. దేశాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్రను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 18 నవంబర్ రోజు "జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం (నేషనల్ ఎంటర్‌ప్రూనర్స్ డే)" పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. చిన్న మొత్తంలో పరిశ్రమలను స్థాపించి, వ్యాపారాలను పెంచుకుంటూ, మార్పులకు అనుగుణంగా తాము మారుతూ, భవిష్యత్తు నాయకులకు స్ఫూర్తినిస్తూ, నూతన ఆవిష్కరణలకు పెద్ద పీట వేస్తూ, ఆర్థిక సామాజిక ప్రగతిలో మద్దతునిస్తూ ఎంటర్‌ప్రూనర్స్ శక్తివంతమైన స్థాయికి చేరుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలుపుతూ ఎంతో మేలును చేస్తున్నారు.

**శూన్యం నుంచి ఒక సామ్రాజ్య నిర్మాతలు : పారిశ్రామికవేత్తలు:**

శూన్యం నుంచి ఒక సామ్రాజ్యాన్ని నిర్మించిన వ్యక్తులు సామాన్యులు కాదు, అసాధారణ ఘనులు అని అభివర్ణించాలి. చిన్న వ్యాపార యజమానుల నుంచి టెక్ స్టార్టప్ వ్యవస్థాపకుల వరకు అందరూ తమ మేధస్సుకా పని పెట్టి పౌర సమాజ ఆలోచనలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను రూపొందిస్తూ మన జీవితాలను సులభతరం చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలు కేవలం కంపెనీ పెట్టడమే కాకుండా ఉద్యోగ ఉపాధులను కల్పించడం ఒక ముఖ్య అంశంగా గమనించాలి. ఈ దినోత్సవ వేదికగా వర్ధమాన, అనుభవజ్ఞులైన పారిశ్రామితవేత్తలకు అనువుగా వాతావరణాన్ని కల్పించడం, రుణాల రూపంలో ఆర్థిక చేయూత ఇవ్వడం, పరిశ్రమల స్థాపనకు చవకగా స్థలాలను కేటాయించడం లాంటి చర్యలను చర్చించడం జరుగుతుంది. పారిశ్రామికవేత్తల కీలక సహకారాల్లో ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను బలపరచడం, పోటీతత్వాన్ని పెంచడం, నాణ్యతకు పెద్ద పీట వేయడం, పురోగతిలో భాగం కావడం లాంటివి ప్రధాన అంశాలుగా పేర్కొనబడ్డాయి.

**ప్రపంచ, జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్తలు:**

ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ ఎంటర్‌ప్రూనర్స్ జాబితాలో థామస్ ఎడిసన్, హెన్రీ ఫోర్డ్, ఓప్రా విన్‌ఫ్రే, సామ్ వాల్టన్, స్టీవ్ జాబ్స్, బిల్ గేట్స్ లాంటి ఎందరో మహామహులు ఉన్నారు. భారత్‌లో అత్యుత్తమ పారిశ్రామితవేత్తల జాబితాలో రితేశ్ అగర్వాల్, ఫాల్గుని నాయర్, కిరణ్ మజుందార్, ధీరూభాయ్/ముఖేశ్ అంబానీ, సచిన్ బన్సల్, అజిమ్ ప్రేమ్ జీ, కునాల్ షా, నారాయణ మూర్తి, రతన్ టాటా, ఆనంద్? మహింద్రా, దీపిందర్ గోయల్, లక్ష్మీమిట్టల్ లాంటి ప్రముఖులు చాలా మంది ఉన్నారు.

జాతీయ పారిశ్రామితవేత్తల దినోత్సవం వేదికగా కార్యశాలల నిర్వహణ, వ్యాపారవేత్తలకు మద్దతు, విజయగాధలను చర్చించడం, ఎంటర్‌ప్రూనర్ విద్యను ప్రోత్సహించడం, సోషల్ మీడియాల్లో ప్రచారం రూపంలో పాల్గొనడం, మహిళా పారిశ్రామితవేత్తలకు చేయూత ఇవ్వడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ఇన్ఫోసిస్ అధినేత నారాయణ మూర్తి ప్రారంభంలో వారి సతీమణి ఇచ్చిన పది వేల రూపాయల పెట్టుబడితో ఒక రూపంలో ప్రారంచించిన టెక్ కంపెనీ నేడు 3.23 లక్షల ఉద్యోగులతో 1.63 లక్షల కోట్ల టర్నోవర్‌తో ప్రపంచ స్థాయిలో అగ్రభాగాన నిలవడం చూస్తున్నాం.


ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037


## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**మల్లాపూర్, నవంబర్ 17 (నినాదం) :** అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్ పల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అమ్మక్క పేట్ గ్రామా నికి చెందిన మండపల్లి భూమేష్‌కు మల్లాపూర్ మండలం కొత్త ధాంరా జ్‌పల్లి గ్రామానికి చెందిన విజయతో ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మృతుడు భూమేష్ మద్యం త్రాగే వాడని తరచూ గొడవలు జరుగుతూ ఉండేవని తెలిపారు. గొడవల కారణంతో విజయ తల్లి వద్దే ఉంటుంది. ఆదివారం విజయ దగ్గరికి వచ్చిన భూమేష్ విజయతోపాటు అత్తతో గొడవకు దిగాడని తెలిపారు. సోమవారం ఉదయం భూమేష్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఘటన స్థలానికి మల్లాపూర్ ఎస్సై రాజు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జాతీయ జంతువు సంరక్షణ సామాజిక బాధ్యత

### జాతీయ జంతువుగా పులిని స్వీకరించిన దినం

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్థకముగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది.

1972 నవంబర్ 18న భారత జాతీయ జంతువు గా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు.

పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమ తుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాం తం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువు లుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్



బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినదిబీ పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇదీ ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారత దేశంలోనే ఉన్నాయి.

పూర్వకాలములో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహము లేదు. పులులను వేటాడటానికి , స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవి గా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆదారాలు లేవు.

పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మెడలో వేసుకోవటం రాచరికానికి హెరీదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్ కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్ళు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలే మయితేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాల రకాల పులులు ప్రస్తుతం విలుప్తమై పోయాయి. కొన్ని రకాల పులులు విలుప్తమయే ప్రమాదస్థితిలో జీవిస్తున్నాయి.

పులి రాజసానికి, ఠీవికి పేరు. దాని కళ్ళలోని స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం చూస్తేనే వణుకు పుడుతుంది. పులి మన జాతీయ జంతువు. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్ లుగా కూడా రూపొందిస్తునారు.

అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేటగాళ్ళ వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు.

సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి.

భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. పులులు

అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి.

పెద్దపులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి. అడవుల పెంపకం పై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.


రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494